# గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- శివనగర్‌లో యువజన భవనం, రజక, నాయిబ్రాహ్మణ సంఘం భవనాలు ప్రారంభం



జిన్నారం: శివనగర్‌లో రజకసంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

జిన్నారం, అక్టోబర్4: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలకు అండగా ఉంటున్నామని పేర్కొన్నారు. బుధవారం జిన్నారం మండలంలోని శివనగర్ గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించిన యువజన సంఘం భవనం, రూ.15లక్షలతో నిర్మించిన రజక సంఘం, నాయిబ్రాహ్మణ సంఘం భవనాలను ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి నిధులు కేటాయిస్తూ అవసరమైన భవనాలు నిర్మిస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని పట్టణాలు, మున్సిపాలిటీలు, గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తునే ఉన్నామన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ఎవరు చెప్పినా సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. రోజురోజుకూ పట్టణాలు, గ్రామాలు విస్తరిస్తున్నాయని, పెరుగుతున్న జనాభకు అనుగుణంగా కాలనీలు పెరుగుతున్నాయన్నారు. అవసరమైన అన్ని మౌలిక వసతులు వెంటనే కల్పించేందుకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజకీయాలకు స్థానం లేదన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రేఖాకృష్ణ, ఎంపీటీసీ సంతోషీమహేశ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ప్రకాశంచారి, చెట్టి శివరాజ్, ఆంజనేయులు, ఖదీర్, ఎంపీటీసీ స్వాతీ ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పూజారిరాజు, మాజీ ఎంపీటీసీ బాశెట్టిరాజు, సార నరేందర్, నక్కనాగరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్, నాయకులు చెక్క కృష్ణాగౌడ్, రామకృష్ణ, బీమ్‌రావు, మైనార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



చేగుంటలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, తదితర నాయకులు

# మోసపూరిత హామీలు నమ్మొద్దు

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట, అక్టోబర్ 4: ఎన్నికల వేళ ఇతర పార్టీ నాయకుల మోసపూరిత హామీలు నమ్మి మోసపోవద్దని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మండలకేంద్రమైన నార్సింగి రైతువేదికలో బుధవారం భీంరావ్‌పల్లి, నార్సింగి, నర్సంపల్లి, నర్సంపల్లి తండా గ్రామాలకు చెందిన యూత్ సభ్యులతోపాటు, చేగుంటలోని అన్ని గ్రామ పంచాయతీలకు క్రీడాకిట్లను అందజేశారు. అనంతరం చేగుంట, నార్సింగి మండలల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, జీవో 58,59 లబ్ధిదారులకు పట్టా లు అందజేశారు. మహిళలకు బతుకమ్మ చీరలు, ఇటీవల కర్నాల్‌పల్లిలో పశువులు మృతి చెందిన పత్రాల సాయికుమార్‌కు రూ.60వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గోసను తొమ్మిదేండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కరించారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ అందరి అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో చేగుంట, నార్సింగి మండలాల ఎంపీపీలు మాసుల శ్రీనివాస్, చిందం సబితా, జడ్పీటీసీలు ముదాం శ్రీనివాస్, బాణపురం కృష్ణారెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఎర్రం అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనక్ ప్రవీణ్‌కుమార్, సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, ఎంపీడీవో ఆనంద్ మేరి, తహసీల్దార్లు కరీం, గియాస్సునీస్సాబేగం, జ్ఞాన జ్యోతితోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో 13,55,958 మంది ఓటర్లు

- పురుష ఓటర్లు 6,83,076, మహిళా ఓటర్లు 6,72,757
- ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు 74 మంది, సర్వీసు ఓటర్లు 354
- జిల్లాలో 30-39 వయస్సు ఓటర్లు అత్యధికం
- మొత్తం 1594 పోలింగ్ కేంద్రాలు

సంగారెడ్డి అక్టోబర్ 4 (నమస్తేతెలంగాణ): సంగారెడ్డి జిల్లాలో ఓటర్ల సంఖ్య తేలింది. ఎన్నికల కమిషన్ బుధవారం తుదిజాబితాను విడుదల చేసింది, జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 13,55,958కి చేరుకుంది. గత ఎన్నికలతో పోలిస్తే ఓటర్ల సంఖ్య పెరిగింది. వీరిలో పురుష ఓటర్లు 6,83,076 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు 6,72,757 మంది ఉండగా థర్డ్‌జెండర్ ఓటర్లు 125 మంది ఉన్నారు. అలాగే ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు 74 మంది, సర్వీసు ఓటర్లు 354 మంది ఉన్నారు. మహిళల కంటే పురుష ఓటర్లు 10,319 మంది ఎక్కువగా ఉన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అత్యధికంగా 3,80,948 మంది ఓటర్లు ఉన్నారు. అతితక్కువగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో 2,27,232 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 30నుంచి 39 వయస్సు ఉన్న ఓటర్లు 4,29,124 మంది ఉన్నారు.

### ఐదు నియోజకవర్గాల్లో...

నారాయణఖేడ్ నియోజకవర్గంలో 2,27,232 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,14,570 మంది పురుష ఓటర్లు, 1,12,654 మంది మహిళా ఓటర్లు, ఎనిమిది మంది థర్డ్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. అందోలు నియోజకవర్గంలో మొత్తం 2,44,710 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,20,572 మంది పురుష, 1,24,133 మంది మహిళ, ఐదుగురు థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,64,732కు చేరుకుంది. పురుష ఓటర్లు 1,33,312, మహిళా ఓటర్లు 1,31,419, థర్డ్ జెండర్ ఓటర్లు ఒకరు ఉన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 2,38,836 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,18,265 పురుషులు, 1,20,037 మంది మహిళలు, 34 మంది థర్డ్‌జెండర్లు ఉన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో మహిళా ఓటర్లు పురుష ఓటర్ల కంటే 1772 మంది ఎక్కువగా ఉన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో జిల్లాలోనే అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉంది. పటాన్‌చెరు నియోజకవర్గంలో మొత్తం 3,80,948 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,96,357 మంది పురుష, 1,84,514 మంది మహిళా, 77 థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

### 1594 పోలింగ్ కేంద్రాలు

జిల్లాలో 1594 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 296, అందోలులో 313 సంగారెడ్డిలో 281, పటాన్‌చెరులో 391, జహీరాబాద్‌లో 313 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేయనుంది. జిల్లాలో ఓటర్ల సౌలభ్యం కోసం ఎన్నికల కమిషన్ 1594 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

# మెదక్ జిల్లాలో 4,34,275 మంది ఓటర్లు

- మెదక్ నియోజకవర్గంలో 2,14,064
- నర్సాపూర్ నియోజకవర్గంలో 2,20,211

మెదక్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లాలో 4,34,275 మంది ఓటర్లు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను బుధవారం విడుదల చేసింది. ఆగస్టులో ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం జిల్లా ఓటర్లు 4,16,680 మంది ఉండగా, ప్రస్తుతం 4,34,275కు పెరిగింది. జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మెదక్ నియోజకవర్గంలో 274 పోలింగ్‌స్టేషన్లు ఉండగా, పురుష ఓటర్లు 1,02,340 మంది, మహిళా ఓటర్లు 1,11,720 మంది ఉన్నారు. అలాగే థర్డ్ జెండర్ ఓటర్లు నలుగురు ఉన్నారు. మొత్తం 2,14,064 మంది ఉన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 305 పోలింగ్ స్టేషన్లు ఉండగా, పురుష ఓటర్లు 1,07,587మంది, మహిళా ఓటర్లు 1,12,617మంది ఉన్నారు. థర్డ్ జెండర్లు ఏడుగురు ఉన్నారు. మొత్తం 2,20, 211 మంది ఉన్నారు. జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. రెండు నియోజకవర్గాల్లో 4,34,275 మంది ఓటర్లు ఉన్నారు.

# పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి

- నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి
- రూ.20కోట్లతో డబుల్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- రూ.కోటి 76లక్షల సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సామాజిక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, అక్టోబర్ 4: పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తున్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలపరిధిలోని గోమారంలో బుధవారం స్థానిక సర్పంచ్ లావణ్యామాధవరెడ్డితో కలసి రూ.కోటి 76 లక్షల 60 వేలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీరోడ్డు పనులకు శంకుస్థాపనతోపాటు రూ.20కోట్లలతో చండీ గ్రామం నుంచి గోమారం, నవాబుపేట మీదుగా అనంతారం చౌరస్తా వరకు డబుల్ బీటీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సర్కారు వచ్చినప్పటి నుంచి గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నదని వారు పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణలోని ఎక్కువ గ్రామా లకు జాతీయ ఉత్తమ అవార్డులు వచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు.

### మహిళలకు చీరలు పంపిణీ

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో మన సంస్కృతీసంప్రదాయాలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందజేయడం శుభపరిణామమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గోమారంలోని మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మన సంస్కృతీసంప్రదాయాలను గౌరవిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు.

### యువకులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత

క్రీడల్లో యువకులు ఉన్నత స్థానానికి చేరుకోవాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామానికి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా ప్రతి గ్రామానికీ సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్నారని, యువకులు క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలని వారు సూచించారు. బుధవారం మండలంలోని దంతాన్‌పల్లి, గోమారం, బిజిలీపూర్, పోతులబొగూడ, గంగాయపల్లి గ్రామాలకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో భారతి, పీఆర్‌ఏఈ భాస్కర్, ఎంపీటీసీలు నర్సింహారెడ్డి, నువ్వుల దశరథ, ఆకుల ఇందిరాశ్రీనివాస్, సర్పంచ్‌లు చంద్రకళాశ్రీశైలంయాదవ్, అశోక్‌రెడ్డి, బాలమణీనరేందర్, రాజూనాయక్, బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ రవినాయక్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మొలుగు నాగేశ్వర్‌రావు, బీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి సిలువేరి వీరేశం, మండల కోఆప్షన్ సభ్యుడు లాయక్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మోకాళ్ల నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



యువకులకు స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి